మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
గురువారం 27 మార్చి 2025
పేజీలు 8

# ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## - కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ఏప్రిల్ లో 20 నుంచి 26 వరకు జరగబోయే సార్వత్రిక పరీక్షలను పకడ్బందీగా నిర్వ హించేందుకు బుధవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచన లు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎనిమిది సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్‌ఎస్‌సికి సంబంధించి మూడు సెంటర్లలో 600 మంది విద్యా ర్థులు, అలాగే ఇంటర్మీడి యట్ ఐదు సెంటర్లలో 990 విద్యార్థులు పరీక్షలు రాయ బోతున్నారని తెలిపారు. ఆయా పరీక్షల పూర్తి ఏర్పా టును జిల్లా విద్యాశాఖ అధి కారి పర్యవేక్షించాలని ఆదే శించారు. అధికారులు అందరూ

మిగతా 2లో

# ఈ నెలాఖరు వరకే

# ఎల్ అర్.ఎస్.ఫీజు చెల్లింపు తుది గడువు

## - నెలాఖరులోగా దరఖాస్తు దారులు ఎల్ అర్.ఎస్.ఫీజు చెల్లించి 25 శాతం రాయితీ సద్వినియోగం చేసుకొండి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్ ,మేజర్‌న్యూస్:** ఎల్.అర్.ఎస్ కు ఈ నెలాఖరు వరకు మాత్రమే గడువు మిగిలి ఉందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. 2020 లో దరఖాస్తు చేసుకున్న లేఅవుట్ యజమానులు, డెవలపర్లు, ప్లాట్ల యజమానులు ఈ నెలాఖరు మార్చి 31 లోగా ఫీజు చెల్లించి ప్రభుత్వం కల్పిస్తున్న 25 శాతం రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు పొడిగింపు ఉండదని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ పై లేఅవుట్ డెవలపర్లు, సర్వేయర్లు,డాక్యుమెంట్ రైటర్ లకు యజమానులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు లేఅవుట్,ప్లాట్ ల యజమానులు రెగ్యులరైజ్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లాట్ల యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్. ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. ఎల్.అర్.ఎస్.కు సంబంధించి దరఖాస్తు దారులు, ప్లాటు యజమానులు ఏవైనా సందేహాలు లేదా వివరాల కోసం కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్: 08542-241165, మహబూబ్ నగర్, నగర పాలక సంస్థ లో హెల్ప్ లైన్ నెంబర్: 7093911352 ను సంప్రదించ వచ్చని తెలిపారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సమాచారం పొందవచ్చని అన్నారు. ఎల్.అర్.ఎస్. దరఖాస్తు దారులు https://lrs.telangana.gov.in వెబ్ సైట్ లాగిన్ ద్వారా కూడా ఫీజు చెల్లించ వచ్చని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు,పంచాయతీ అధికారులు బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు.

# సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

## - కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి



**చారకొండ, మేజర్‌న్యూస్:** ఏప్రిల్ 5 నుండిజరుగనున్న సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాటుపై ఆలయ చైర్మన్ దేరం రామశర్మ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తోపాటు రాష్ట్ర పొల్యూషన్ కమిటీ సభ్యుడు ఠాకూర్ బాలాసింగ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల్లో తాగునీరు, విద్యుత్, వైద్యం, ట్రాఫిక్ తదితర -సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్రహ్మోత్సవాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ప్రశాంతంగా ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. ఎమ్మెల్యే ఆలయంలో సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ సునిత, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, ఆలయం ఈవో స్వర్గం ఆంజనేయులు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై శంషోద్దీన్, వివిధ శాఖల ఏఈలు జానికిరాంనాయక్, దివ్య, రితీశ్, వైద్యాధికారి మంజుభార్గవి, కల్వకుర్తి ఆర్టీసీ డీఎం సుభాషిణి, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తఫా ముజ్జు బాయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రామ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్, డిసిసి ప్రధాన కార్యదర్శి మహేందర్, మండల యూత్ అధ్యక్షుడు గణేష్ గౌడ్,మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఆంగోతు నరేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, నాయకులు నర్సింహరెడ్డి, గుండె శివ గౌడ్, సందీప్ రెడ్డి, సురేందర్ రెడ్డి, జెసిబి వెంకటయ్య, సాంబయ్య గౌడ్, బాలరాజు, రాములు యాదవ్, ప్రశాంత్ నాయక్, రూప్ సింగ్, కొండల్ రెడ్డి, పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైఫల్యంతోనే ఎండుతున్న పంటలు

## - ఎండిన పంట పొలాలను పరిశీలించిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**ధరూర్ మేజర్‌న్యూస్:** గద్వాల నియోజకవర్గం కె.టీ.దొడ్డి మండలం కొండా పురం, వెంకటాపురం, ఉమిత్యాల గ్రామాలకు ర్యాలెంపాడు రిజర్వాయర్ నుంచి 104 ప్యాకేజ్ కింద సాగునీరు రాక ఎండిన వరి పొలాలను గద్వాల నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించి,రైతులతో మాట్లాడి, జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మరియు ఎస్. ఈ.రహిముద్దీన్‌తో చారవాణి ద్వారా మాట్లాడారు అనంతరం, జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నీరు సరఫరాలో ప్రభుత్వం రైతాంగానికి ఇబ్బందులు కల్గించడం వల్ల ఎక్కువ పంటలు ఎండిపోతున్నాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీల్లో ఏ పథకం కూడా సవ్యంగా సాగడం లేదనన్నారు. రైతు భరోసా,రైతు రుణమాఫీ పథకాలు ప్రభుత్వం చెబుతున్న ప్రకారమే అట్టర్ ప్లాఫ్ అయ్యాన్నారు.ఏ గ్రామంలో చూసినా భరోసా,రుణమాఫీ అందని రైతులు కోకొల్లలుగా ఉన్నారన్నారు. వీటికి తోడు మళ్లీ వేసిన పంటలు సహితం ఇలా నీళ్లు కరెంటు సమస్యలతో ఎండిపోతుంటే రైతుల బాధలు చెప్పనలవి కాదన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 448 మంది అన్నదాతలు ప్రభుత్వ నిర్వాకం వల్ల బలవన్మరణాలకు పాల్పడ్డారన్నారు .ఇంత జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు ఆర్థిక,వ్యవసాయ, విద్యుత్‌శాఖల సమన్వయంతో పని చేస్తే.. గ్రామాల్లో ఒక్క పంట కూడా ఎండిపోయేది కాదని, అలాగే రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలు సక్రమంగా అమలు జరిగినా రైతుల మరణాలు ఉండేవి కాదన్నారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు సీఎంకు మాజీ సీఎంపై దుమ్మెత్తి పోయడం తప్పా మరొకటి లేదన్నారు. ఎండిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని



మిగతా 2లో

# ఎకో పార్కు పరిదిలో సైక్లింగ్ ట్రాక్ సహా మార్నింగ్ వాకార్స్ ఆహ్లాదంగా ఉండేలా మొక్కలు నాటాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మెజర్ న్యూస్ :** జిల్లాలోని ఎకో పార్కు పరిధిలో సైక్లింగ్ ట్రాక్ సహా, వాకర్స్ కి ఆహ్లాదకరంగా ఉండేలా వివిధ రకాల మొక్కలను నాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని మరికుంట లో గల అటవీశాఖ పరిధిలోని ఎకో పార్కుని జిల్లా కలెక్టర్, అటవీశాఖాధికారి కే ఏ వి ఎస్ ప్రసాద్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పార్కులోని 700 మీటర్ల వాకింగ్ ట్రాక్ ను నడుస్తూ పరిశీలించారు. నిత్యం పార్కుకి ఎంతమంది వస్తున్నారు, చిన్నారులకి పెద్దలకి ఎంత టికెట్ తీసుకుంటున్నారు అనే వివరాలను ఆరా తీశారు. అనంతరం, పార్కు అభివృద్ధి సంబంధించి కలెక్టర్ అటవీశాఖాధికారికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎకో పార్కు పరిధిలో సైక్లింగ్ ట్రాక్ సహా, వాకర్స్ కి ఆహ్లాదకరంగా ఉండేలా వివిధ రకాల మొక్కలను నాటించాలని సూచించారు. నిత్యం పార్కుకి వచ్చే వాకర్స్ కి ఇబ్బందులు కలగకుండా ట్రాక్ ని పరిశుభ్రంగా నిర్వహించాల న్నారు. పార్క్ కు వచ్చేవారికోసం



మిగతా 2లో

## ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పరీక్షలను సమర్ధవం తంగా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ పరీక్షలలో సెంటర్ల దగ్గర పూర్తి స్థాయి బందోబస్తు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమ ములో లైన్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులు, డి ఎస్ పి నల్లపు లింగయ్య ,జిల్లా విద్యాశాఖ టాస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ సౌభాగ్య లక్ష్మి, డిఐఒ సుదర్శన్ రావు, పోస్ట్ ఆఫీస్ సూపర్ఇండెంట్, డిపిఓ అధికారి కృష్ణయ్య పాల్గొ న్నారు.

## ప్రభుత్వ వైఫల్యంతోనే ఎండుతున్న పంటలు

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, మోనేష్, అంగడి బస్వరాజు,పటేల్ జనార్ధన్ రెడ్డి, డి.శేఖర్ నాయుడు, ఎస్.రాము నాయుడు, శ్రీ రాములు, బిచుపల్లి, కురువ పల్లయ్య,బాసు గోపాల్, వెంకటేష్ నాయుడు, రాయపురం వీరెష్, కృష్ణ రెడ్డి, నక్క రవి, కిషోర్, నరసింహులు, మద్దిలేటి, వీరెష్ గౌడ్, ముని మౌర్య, తిరుమల్లేష్, ప్రహ్లాద్, చిన్న, సామెల్, ఆంజనేయులు, చిన్న హనుమంతు, కృష్ణ, అనిల్, నాయుడు, నల్ల గట్టు రాముడు, కామేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎకో పార్కు పరిధిలో సైక్లింగ్ ట్రాక్ సహా మార్నింగ్ వాకార్స్ ఆహ్లాదంగా ఉండేలా మొక్కలు నాటాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎంట్రెన్స్ వద్ద, ఇంకా పార్క్ లోని పలు ముఖ్యమైన ప్రదేశాల్లో ఫోటోగ్రఫీకి అనుకూలంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. ఎకో పార్కులోని చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశంలో జంతువుల బొమ్మలు సహా ఇతర అదనపు ఆటసామాగ్రి ఏర్పాటు చేయాలని సూచించారు. అటవీశాఖ అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఆలయ పునర్ నిర్మాణానికి విరాళం అందజేత



**దేవరకద్ర మేజర్న్యూస్** :ఆరాధ్య దైవం శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం గర్భగుడి శిఖరములు పునర్నిర్మాణం కొరకు కీర్తిశేషులు బల్సుపల్లి పెద్దరాంరెడ్డి, లక్ష్మీ దేవమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు మాజీ జెడ్పిటిసి బల్సుపల్లి లక్ష్మీకాంత్ రెడ్డి,భారతి దంపతులు 2,52,369 రూపాయల విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారిని శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో అర్చకులు నాగరాజు స్వామి, ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి నాయకులు కురువ రాంపండు గోవర్ధన్ రెడ్డి, ఉస్కిళ్ళ రాములు, జవహర్, వీర రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## వినతి పత్రం అందజేత



**కృష్ణ మేజర్ న్యూస్** : మండలంలోని ( కర్ణాటక) 150 యాద్గిర్ జాతీయ రహదారి కున్సి గ్రామం గేట్ వద్ద గుల్బర్గా టు రాయిచూర్ , యద్గిర్ టూ రాయిచూర్ కు ప్రయాణించే బస్సులు కున్సి గేట్ దగ్గర నిలపాలని బుధవారం గుల్బర్గా , యాద్గిర్ డిపో ఎండి లకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బస్సు నిలపాలని వారు కోరారు. ఆననంతరం వారు సానుకూలంగా స్పందించి మూడు రోజులో ఈ సమస్య పరిష్కరించి బస్సు కున్సి గేట్ వద్ద నిలుపేలా చర్యలు తీసుకుంటామని బస్సు డిపోల ఎండిలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు సోమశేఖర్ గౌడ్, అంజప్ప, బన్నప్ప, బాలరాజు,శేఖరప్ప , మహాదేవప్ప, శివసేటి ,సుగురప్ప, శరణప్ప గౌడ్, పిట్టల సాబు గౌడ్, రాజు, రమేష్, వెంకటేష్, మహాదేవ్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్** : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో కృషి చేసి నారాయణ పేటను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టరు సిక్తా పట్నాయక్ అన్నారు. . బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నా రు. గత జనవరి 7 న జరిగిన రోడ్ సేఫ్టీ మీటింగ్ లో చర్చిం చిన అంశాలు, చేపట్టిన పను ల గురించి శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారిం చేందుకు అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలన్నారు. శాఖల వారీగా యాక్షన్ ప్లాన్ తో సమావేశానికి రావాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడు తూ పోలీసు శాఖపరంగా రోడ్డు భద్రత పై జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా చేప్పట్టిన కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో గుర్తిం చిన బ్లాక్ పాయింట్లలో మాగ నూరు మండలం గుడే బల్లూ రు, మక్తల్ పట్టణం, మరికల్ మండలంలో పెద్ద చింత కుంట వద్ద భారీ కెడ్స్, ఏర్పా టు చేసినట్లు తెలిపారు. కోస్గి మండలంలోని నాచారం వద్ద ఇంకా రహదారి పనులు జరు గుతున్నాయని చెప్పారు. అలాగే ప్రధాన రహదారుల పక్కనే ఉన్న పాఠశాలలు, కళాశాలల వద్ద కూడా బారీ కేడ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఇంకా అలాంటి పాఠశాలలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే అక్కడ కూడా బారీ కేడ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అయితే జిల్లాలో 2021 నుంచి 2025 వరకు మొత్తం 688 రోడ్డు ప్రమాదాలు జరి గితే వాటిలో 404 మంది మృతి చెందారని, మిగతా వారికి గాయాలు అయ్యాయ ని ఎస్పీ వెల్లడించారు. ఆయా ప్రమాదాలు ఎక్కువగా డ్రైవ ర్లు మద్యం తాగి నడపటం వల్ల, డ్రైవర్ల అజాగ్రత్త వల్లె జరిగాయని, ఆ ప్రమాదాలు ఎక్కువగా సాయంత్రం నుం చి రాత్రి వేళ అది కూడా జాతీ య రహదారులపైనే జరిగా యని ఆయన తెలిపారు. ఇంకా చాలా ప్రాంతాలలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి పోలీసులకు సమా చారం అందటం లేదని, ప్రమా దం జరిగిన మూడు రోజులకు వచ్చి పోలీసు స్టేషన్లో ఫిర్యా దు చేస్తున్నారని, రోడ్డు ప్రమా దాలు జరిగితే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించినప్పుడు ఆయా అస్పతుల నుంచి సమీప పోలీసు స్టేషన్ల కు సమాచారం అందించే విధం గా వైద్య శాఖ అధికారులు కొంత చొరవ చూపాలని ఎస్పీ కోరారు. తమ శాఖ పరంగా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, రోడ్ సేఫ్టీ ఎన్ ఫోర్స్ మెంట్ బృందాల నిరంతర పర్యవే క్షణ కొనసాగు తోందన్నారు. జిల్లాలో నమోదైన డ్రంక్ అం డ్ డ్రైవ్ కేసుల వివరాలను కూడా ఎస్పీ వివరించారు. అంతకు ముందు జాతీయ రహదారి ఏ ఈ ఈ శాలిని మాట్లాడుతూ.. మక్తల్ పరిధి లో ని బ్లాక్ స్పాట్స్ బొందల కుంట, దండు, నల్ల జానమ్మ, మక్తల్ - నారాయణ పేట క్రాస్ రోడ్ వద్ద సైన్ బోర్డులు, రబ్బ ల్ స్ట్రిప్స్ ను ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. మక్తల్ సీ ఐ రామ్ లాల్ మాట్లాడుతూ చందాపూర్, కృష్ణ వరకు సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ధన్వాడ - కొండాపూర్ మార్గ మధ్యలో నూ సైన్ బోర్డ్ లు మరికల్ సీ ఐ కోరారు. అప్రోచ్ రోడ్ల ను కూడా కవర్ చేయాలని డిఎ స్పి నల్లపు లింగయ్య సూచిం చారు. గత సమావేశంలో నిర్ణయించినట్లు మక్తల్ లో ఆర్టీసీ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారినీ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి తెలి పారు. అయితే రోడ్ సేఫ్టీ మీటింగ్ లో చర్చించిన అంశా లను నమోదు చేసుకుని శాఖ ల వారీగా అధికారులు చేయాల్సిన, చేస్తామన్న పనులను వారికి మధ్యలో గుర్తు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి డి ఈ రాములు కు సూచించారు ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ కలెక్టర్ బేన్ షాలొమ్,ఆర్టీవో మేఘా గాంధీ, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, పీ ఆర్ ఈ ఈ హిర్యా నాయక్, డి ఎస్ పి వో సుధాకర్ రెడ్డి, సీ ఐ లు శివ శంకర్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జె డి ప్రభాకర్ రచించిన పరిశోధన గ్రంథం ఆవిష్కరణ





**చిన్నచింతకుంట మేజర్ న్యూస్:** చిన్నచింతకుంట మండల పరిధిలోన్ని కురుమూర్తి గ్రామానికి చెందిన డాక్టర్ జేడీ. ప్రభాకర్ సాధరణ బీడీ కార్మిక కుటుంబంలో జేడీ .నవమ్మా, జేయన్. దేవధానం లకు జన్మించిన రెండవ కుమారుడు డాక్టర్ జేడీ ప్రభాకర్ ఈయన సాధారణ బీడీ కార్మిక కుటుంబంలో జన్మించి పాఠశాల నుండి విశ్వవిద్యలయం వరకు సెంట్ర ల్ యూన్నివర్సిటీలో ఉన్నత చదువులు చదువులు పూర్తి చేసి ప్రస్తుతం గీతం యూనివర్సిటీ హైద్రాబాద్లో అసిస్టెంట్ ప్రొపెసర్ గా కొనసాగుతూ న్నారు. బుధవారము ఉస్మానియా విశ్వవిద్యాలయంలో, భాషా శాస్త్ర విభాగం వారు నిర్వహించిన 13వ అంతర్జాతీయ తెలుగు భాషాశాస్త్రాజ్ఞుల సదస్సులో డాక్టర్ జె.డి. ప్రభాకర్ రచించిన సోషియో ఎకనామిక్ ప్రొఫైలింగ్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ అనే పరిశోధనా గ్రంథాన్ని భారతీయ భాషాశాస్త్రజ్ఞుల పూర్వ అధ్యక్షులు ఆచార్య గారపాటి ఉమామహేశ్వర రావు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొపెసర్ చింతకింది కాశీం కేంద్ర భారతీయ భాషల అధ్యయన సంస్థ (సిఐఐఎల్ మైసూర్) అధ్యక్షులు మాడభూషి సంపత్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రఖ్యాతిగాంచిన జర్మనీలో లింకామ్ యూరోపా పుస్తకాన్ని ప్రచురించింది. ఈ పుస్తకం ఇటీవలే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హీడెల్బర్గ్ యూనివర్సిటీ గ్రధాలయంలోనూ, జర్మనీ జాతీయ గ్రంధాలయాలలోనూ పొందుపరచడం ఈ పుస్తకానికి లభించిన అరుదైన గౌరవం. ఈ పుస్తకం సమాజ ఆర్థిక సంపత్తికి భాష ప్రధానంగా కనిపిస్తుంది.ఈ విషయాన్ని పరిశోధన చేసి గణాంకాల ద్వారా ఋజువు పర్చడం ఈ పుస్తకంలోని ప్రధాన విషయం. భాష ఆధునిక సమాజాలలో ఆర్థిక అభివృద్ధికి ఒక కీలక సాధనంగా కూడా ఉంది. ఇది సంపద సృష్టిలో కీలకపాత్ర పోషిస్తోం ది, ఈ పరిశోధన భాష మరియు ఆర్థిక వ్యవస్థల మధ్య సంబంధాన్ని స్థాపించేందుకు ప్రయత్నిస్తుంది. భాష మన ఆర్థిక కార్యకలాపాలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత పరిశోధన నివేదిక పారిశ్రామిక రంగంలో ఆర్థిక కార్యకలాపాల కోసం స్వదేశీ భాషల వినియోగం అత్యంత కీలకం అని నిరూపిస్తోంది. అది సంపద సృష్టికి మూలం అని నిరూపిస్తోందాని ఈ గ్రంథం యొక్క సారాంశం. ఈ గ్రంథని జాతీయ స్థాయిలో ఆవిష్కరించడం డాక్టర్ జేడీ. ప్రభాకర్ యొక్క తల్లీదండ్రులు, కుటుంబ సభ్యులు మరియు వారి బంధువులు మరియు శ్రేయోభిలాషులు డాక్టర్ జేడీ. ప్రభాకర్ ను అభినదిస్తూ హర్షం వ్యక్తం చేశారు

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

### - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్** : రంజాన్ మాసం మత సామరస్రానికి ప్రతీకగా నిలుస్తాయని మాజీ మంత్రి సింగిరెడ్డి .నిరంజన్ రెడ్డి మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని అన్ని మజీదులలో తిరిగి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జామ మజీద్ నందు ముస్లిం పెద్దలతో మరియు రావులతో కలసి ప్రార్థనలు చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అదేవిధంగా రాబోవు ఉగాది, రంజాన్ పండుగలు హిందూ ముస్లిం సోదరులు ఐక్య మత్యంతో ప్రశాంతంగా పండుగలు సోదరభావంతో జరుపుకోవాలి అని అన్నారు అనంతరం ఇద్దరు నేతలు కలసి హనుమాన్ టేకిడ్ నందు చిరు వ్యాపారి దగ్గర బజ్జీలు,పునుగులు కొనుగోలు చేసి నాయకులకు, కార్యకర్తలకు,ప్రజలకు పంచి కనువిందు చేశారు.ఆహ్లాదకర వాతావరణం ఇఫ్తార్ విందు ముగించారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్,వాకిటి శ్రీధర్, పలుస.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్,గంధం. పరంజ్యోతి,సర్దార్ ఖాన్,గులాం ఖాదర్ ఖాన్, జోహేబ్ హుస్సేన్,తాజా మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ నాగన్న యాదవ్,లక్ష్మినారాయణ, ఉంగ్లం. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,ఫజల్,స్టార్.రహీమ్,సయ్యద్.జమీల్, నందిమల్ల.రమేష్,ఎం.డి.గౌస్, ఆరీఫ్,పాషా, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణం పనులను,( స్లాబ్) ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో నిర్మిస్తున్న పోచమ్మ గుడి పనులను అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు బుధవారం పరిశీలించారు పోచమ్మ గుడి ఆలయానికి వేస్తున్న స్లాబ్‌ను ఆయన ప్రారంభించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ పటాన్ లోని బొడ్రాయి పండుగ దగ్గరికి రావడంతో పాటు పోచమ్మ గుడి నిర్మాణం కూడా త్వరగా పూర్తి చేస్తామని ఆయన అన్నారు పట్టణంలోని అని కుల సంఘాల నాయకులు వ్యాపారస్తులు అందరు కలిసి మాకు సహకరిస్తున్నట్లు ఉన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మరియు బొడ్రాయి కమిటీ సభ్యులు సతీష్, వెంకటేష్, ఆకుల వెంకటేష్, మంగిరేకుల శివశంకర్, ఇతర సంఘాల నాయకులు పెద్దలు కాంగ్రెస్ పార్టీ పెద్దలు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నిరుపేద విద్యార్థులకు నగదు అందజేత



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు దాత సిగ్మా మైక్రో సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ సి ఎల్ ఆర్ విద్యా సంస్థ సభ్యులు చీమర్ల దామోదర్ రెడ్డి అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సి ఎల్ ఆర్ సంస్థ కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని తెల్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8,9,10 వతరగతి మెరిట్ విద్యార్థులకు 3 నెలలకు సంబంధించిన నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు 56000 నగదు పురస్కారాలను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ మెరిట్ పారితోషకాన్ని దాత సి దామోదర్ రెడ్డి గత 8 సంవత్సరాలుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద కుటుంబాలకు చెందిన మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించడం గొప్ప విషయమని అన్నారు. విద్యదాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఎదిగి నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మలతా రెడ్డి , ఉపాధ్యాయులు ఆనంద్, విజయభాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలికి ఘన సన్మానం



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం నందు టిఆర్‌పిఎస్ జోగులాంబ గద్వాల జిల్లా ఆఫీస్ నందు జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలి సంఘం కన్వీనర్ కోట నరసింహులు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా నియామకమైన పద్మశాలి ముద్దుబిడ్డ గద్వాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అక్కల రమా సాయిబాబా ని పద్మశాలి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్నటువంటి పద్మశాలీలందరూ కూడా రాజకీయంగా ఎదగాలని ఒకరికొకరు పరస్పరంగా సహాయ సహకారాలు చేసుకుని రాజకీయంగా ఎదగాలని చేనేత పద్మశాలి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అందుకు పద్మశాలీయుళ్ళందరూ కూడా కలిసికట్టుగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీయుల ఐక్యతతో అత్యధిక స్థానాలలో పద్మశాలి కులభాందవులు కైవసం చేసుకోవాల్సిన అవసరం ఉందని అందుకు అందరు కూడా కలిసికట్టుగా సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ, టీపీసీసీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు చిన్ని నాగరాజు, టి ఆర్ పి ఎస్ నాయకులు పులిపాటి కిట్టు భావండ్ల వెంకటేష్ ఏర్వ రామన్న బుదార్పు నాగరాజు ఏర్వ రాజశేఖర్ పోతు భీమేష్ పగడాకుల శంకర్ కోట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చండి

**- వాల్మీకుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి - వాల్మీకి సంఘం నూతన కమిటీ మండల అధ్యక్షులు గుజ్జల బక్కయ్య**



**లింగాల, మేజర్ న్యూస్:** అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న వాల్మీకుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి మహర్షి (బోయ) సంఘం మండల అధ్యక్షులు గుజ్జల బక్కయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కొత్త కుంట పల్లి గ్రామంలో వాల్మీకి మహర్షి (బోయ) సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో వాల్మీకుల సమస్యల పరిష్కారానికై ఇచ్చిన హామీలను పాలకులు విస్మరిస్తున్నారని విమర్శించారు. రామాయణం రచించిన వాల్మీకి వారసులుగా ఉన్న వాల్మీకి బోయలు అనాధిగా సమాజంలో పేదరికంలో మగ్గుతున్నారని అన్నారు. వాల్మీకీలు పూర్వం వేటతో జీవించేవారని, సామాజిక పరిణామ క్రమంలో మైదానం ప్రాంతంలోకి వచ్చిన వాల్మీకులు వేటలేక పేదవారిగా జీవిస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికంలో ఉన్న వాల్మీకి కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని గుర్తుచేశారు. బోయ వాల్మీకులకు కులవృత్తి లేక ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా పూర్తిగా వెనుకబడి ఉన్నారన్నారని తెలిపారు. కర్నాటక, తమిళనాడుతో పాటు గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా వంటి రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా వాల్మీకి బోయలు ఎస్టి,ఎస్టీలుగా ఉన్నారని కేవలం ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల్లో మాత్రం బిసి–ఎ జాబితాలో ఉన్నారన్నారు. దాంతో వాల్మీకులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన ఉద్యోగ, సంక్షేమ పథకాలను కోల్పోతున్నారన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోయ వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చాలని కోరుతూ అసెంబ్లీ లో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపారని గుర్తు చేశారు. చెల్లప్ప కమిటీ ఆమోదిస్తూ బోయవాల్మీకుల సమస్యలను పరిష్కరిస్తూ ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. వాల్మీకి సంఘ మండల కమిటీ అధ్యక్షులు గుజ్జల బక్కయ్య ఉపాధ్యక్షులుగా రాముడు, పరధాన కార్యదర్శి శంకర్, కార్యదర్శిగా మల్లేష్ , కోశాధికారిగా చంద్రయ్య, ప్రధాన కోశాధికారిగా కృష్ణ, ప్రధాన కార్యదర్శి శంకర్, స్వామి, సలహాదారులుగా శ్రీశైలం శ్రీను వెంకటేష్ వెంకటేష్ మహేష్ మల్లేష్ రవీందర్ లను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వాల్మీకి మహర్షి కుల పెద్దలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృషితో తిరుమలలో ఎమ్మెల్యేల లేఖలకు అనుమతి

**-2019సం.నుండి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను నిలిపివేత.**

**-ఈనెల 24వ,తేదీ నుండి తిరిగి తెలంగాణ మంత్రులు,ఎమ్మెల్యేల,ఎమ్మెల్సీల లేఖలను అనుమతిస్తున్నట్లు టీటీడీ బోర్డు ప్రకటన.**

**- కారుకొండ భూపాల్ రెడ్డి బృందం తొలిసారిగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారు**



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి కృషితో తెలంగాణ ప్రాంత ప్రజాప్రతినిధుల (మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు) సిఫార్స్ లేఖలకు ఈనెల 24వ, తేదీ నుండి టీటీడీ శ్రీవారి దర్శనానికి అంగీకరించింది. 2019వ, సంవత్సరం(కరోనా)నుండి టీటీడీ బోర్డు తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను నిలిపివేసింది. ఇటీవల కాలంలో జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి తిరుపతి శ్రీవారి దర్శనానికి వెళ్లిన సందర్భంగా,తిరుపతి మాడ వీధుల్లో ఆయన మాట్లాడుతూ,ఎంతో బాధతో ఇక్కడ మాట్లాడుతున్నానని,వెంకన్నదర్శనానికి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్స్ లేఖలు అనుమతించక పోవడంతో టీటీడీ అధికారుల వ్యవహారశైలిపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సొంత పార్టీ నాయకులకు తిరుపతిలో కనీసం రూమ్స్ ఇప్పించలేని స్థితిలో ఉన్నామని,తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రాలైన యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి,భద్రాద్రి రాములవారి దేవుళ్ళ దర్శనానికి వచ్చే ఆంధ్ర ప్రజా ప్రతినిధుల సిఫార్స్ లేఖలకు తాము అనుమతి ఇస్తున్నామని,కానీ తెలంగాణ ప్రజా ప్రతినిధులు పై ఆంధ్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు,వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి లేఖ వ్రాశారు. టీటీడీ బోర్డు ముఖ్యమంత్రి లేఖను పరిణలోకి తీసుకొని,ఈనెల 24వ,తేదీ నుండి తిరిగి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతిస్తున్నట్లు టీటీడీ బోర్డు ప్రకటించింది. ఈ అవకాశాన్ని తొలిసారిగా ఉపయోగించుకున్నది మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కారకొండ భూపాల్ రెడ్డి బృందం,ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణలో తొలిసారిగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సిఫారసు లేఖను నేను ఉపయోగించుకున్నందుకు,చాలా సంతోషంగా ఉందని,తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి వన్నెతెచ్చిన నాయకులు అనిరుద్ రెడ్డి అని,ఈరోజు తెలంగాణ ప్రాంత ప్రజలకు ఈ అవకాశం దక్కిందంటే దానికి కారణం జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి అని,తెలంగాణ ప్రజల తరపున అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన అన్నారు.

# మక్తల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దాం

**- కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఏ.రవి కుమార్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కట్టా సురేష్ కుమార్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్,బి.చంద్రకాంత్ గౌడ్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మక్తల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని హస్తగతం చేసుకోవాలని, అందుకు తగినట్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, శ్రేణులు ఇప్పటినుంచి సంసిద్ధం కావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనట్టుగా అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందేందుకు చర్యలు చేపడుతుందని అన్నారు. గత పదేళ్ళలో కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందాయని తెలిపారు. ప్రతి బూత్ లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించి, పార్టీ బలోపేతం దిశగా కృషి చేసి, రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా సమిష్టి కృషి చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించడం జరిగింది,ఈ కార్యక్రమంలో నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక, మానసికంగా ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం : ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** క్రీడలు శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు బుధవారం రోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం క్రీడ మైదానంలో మెడికల్ విద్యార్థులకు నిర్వహించిన వార్షిక క్రీడలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొని టాస్ వేసి క్రికెట్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ... ముందుగా క్రీడల్లో ఉత్సహంగా పాల్గోన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహకులను ఎస్పీ గారు అభినందించారు క్రీడలు ఆడే స్ఫూర్తి చాలా గొప్పదని ప్రతి ఒక్కరు క్రీడలను ఆడుతూ మనసిక శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఇలాంటి క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, మీరు ఈ క్రీడల ద్వారా మీ శారీరక దేహ దారుఢ్యం మెరుగుపడుతుండటంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్, కిరణ్మయి, వైద్య కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ధ్యేయం

### - గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయంమనీ గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు. బుధవారం అంచన్ పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సి సి రోడ్డు నిర్మాణ పనులను ఎంపీడీవో దేవన్న తో కలిసి ప్రారంభించిన గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య నిర్మాణం కోసం ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు.గ్రామాలలో సిసి రోడ్లు,మురుగు కాలువల నిర్మాణం పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాలను మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి,మాజీ ఎంపిటిసి బాలయ్య, నాయకులు సుదర్శన్ రావు,చెన్నారెడ్డి, ఆశన్న,లక్ష్మారెడ్డి, మన్యపు రెడ్డి, వెంకటయ్య,కొట్య నాయక్, మల్కయ్య,నరసింహారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అఖిల భారత యాదవ యువజన విభాగం కార్యవర్గం ఎన్నిక



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో సీటిజన్ క్లబ్లో అఖిల భారత యాదవ మహాసభ నారాయణ పేట జిల్లా కార్యవర్గ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు గా బాల్ రాజ్ యాదవ్ ఎన్నిక చేయడం శుభ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గానికి, అలాగే రాష్ట్ర యువజన విభాగం కార్యవర్గానికి, అలాగే నారాయణ పేట జిల్లా కార్యవర్గానికి, అలాగే నారాయణ పేట జిల్లా యువజన విభాగం కార్యవర్గానికి, యాదవ సోదరులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఏ నమ్మకం తో నాకు జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు గా నియమించారో అదే నమ్మకంతో మన యాదవ జాతీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి మన సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మన నారాయణ పేట జిల్లా లో యాదవ సోదరులు అనేక రకాలుగా వెనుక బడి ఉన్నారు. కనుక యాదవులు అభివృద్ధి కోసం నా సహాయ శక్తుల్ల క్రుషి చేస్తానన్నారు.

## వైద్య వృత్తి అన్ని వృత్తుల కన్నా ఉన్నతమైన వృత్తి

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి




**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ వైద్య కళాశాల లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్యార్థులను ఉద్దేశించి వైద్య వృత్తి అన్ని వృత్తుల కన్నా ఉన్నతమైన వృత్తి అని తెలియజేశారు. వైద్య విద్యార్థులు చెడు అలవాట్లకు, డ్రగ్స్ కు బానిస కాకుండా క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలియజేశారు. వైద్య విద్యార్థులు తమ లక్ష్యం సాధించుకునే దిశగా కష్టపడి చదవాలన్నారు. వైద్య విద్యార్థులు ఓర్పు, సహనం అలవర్చుకొని పేషంట్ల యెడల ప్రేమతో నడుచుకోవాలని, మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. వైద్య విద్యార్థులు సేవా దృక్పథం కల్గి జీవించాలని, కష్టపడి చదివి, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు.

# ప్రతి ఒక్కరు నిబద్ధతతో విధులను నిర్వహించాలి

### - ఐపీఎల్ బెట్టింగులపై ప్రత్యేక దృష్టి సారించాలి - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** శాంతి భద్రతలను పరిరక్షణ ప్రతి ఒక్క పోలీసు ప్రధాన లక్ష్యంగా పట్టణంలో మరింత ఉత్సాహంగా పనిచేయాలని జిల్లాఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని నిర్వహించిన నెర సమీక్ష సమావేశంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నెలవారి నేరసమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులు తెలుసుకొని చాలా కాలము నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు ఛేదించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. బెట్టింగ్,లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని, బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే చాలు వెంటనే దాడులు చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది ప్రజలతో మమేకంగా ఉంటూ సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో మాదకద్రవేయులు పూర్తిగా రూపుమాపాలని వారిని అరికట్టే దిశగా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ తప్పనిసరి అని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు విధులలో ఉన్నప్పుడు యూనిఫామ్ ని ధరించి ఉండాలని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అవినీతికి దూరంగా ఉంటూ, నిజాయితీగా ప్రజలకు సేవలందించాలని తెలిపారు. డయల్ 100 ను విరివిగా వినియోగించుకుంటూ ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సిసిటీవీ కెమెరాల ఏర్పాటను ప్రజలకు వివరించి ప్రతి గ్రామంలో ప్రజలు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చైతన్యపరచాలన్నారు. ఎస్సైలు, సీఐలు,తమ పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజలకు ఉన్న సమస్యలపై, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, మూఢనమ్మకాలు, డయల్ హండ్రెడ్ పై అవగాహన కల్పించి చైతన్యపరచాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారులను ప్రతిరోజు సమీక్షిస్తూ నేరస్థులకు కఠినమైన శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యం సేవించడం జరగకుండా చూడాలన్నారు. నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికడుతూ ఉండాలన్నారు. ఇసుక అక్రమ రవాణ, ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమంగా తరలించకుండా చూడాలన్నారు. వ్యభిచారం, గంజాయి, మటక, పేకాట ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా చూడాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో బ్లూ కోర్ట్ విధులు, రిసెప్షన్ డ్యూటీ, కోర్టు డ్యూటీ అధికారులు కీలకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ నేర సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పి, ఉమా మహేశ్వరరావు, వనపర్తి సిఐ, క్రిష్ణ, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

## ఆడపిల్లలు వేధింపులకు గురైతే ధైర్యంగా షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి..!!



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కాకతీయ హై స్కూల్ లో విద్యార్థులకు షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ కామెంట్లు తప్పుడు కాల్స్ తప్పుడు మేసేజ్ లు మొదలగు సమస్యలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ... మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం నంబర్ 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు అలాగే ఏ హెచ్ టీ యు మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుంది. మానవ అక్రమ రవాణా చేసి ఆర్గాన్స్ అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం, బాల్యవివాహాలు చేపించడం జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా పనిచేస్తుంది అని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని బాధిత మహిళలు భరోసా సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అమ్మాయిలకి, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చు అని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలకు రిజర్వేషన్లు కల్పించాకే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలి

### -బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాకే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జడ్చర్ల పట్టణంలోని మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో బుధవారం బీసీ జాగృతి సేన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిం చారు. బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ చట్ట సభలలో రిజర్వేషన్ల సాధనకై ఉద్యమ కారులు, మేధావులు, విద్యావంతులు ధశబ్దాలుగా పోరాడుతున్నప్పటికి, కేంద్రంలో ఏ రాజకీయపార్టీ అధికారంలో ఉన్నప్పటికి పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో మెజార్టీ ప్రజలకు చట్ట సభలతో పాటు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు లేకపోవడం సామాజిక న్యాయ స్ఫూర్తికి గొడ్డలి పెట్టని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పశుపక్ష్యాదులను, అడవి జంతువులను లెక్కిస్తున్న కేంద్ర ప్రభుత్వం మెజార్టీ ప్రజలైన బీసీల జనాభా లెక్కలను చేపట్టక పోగా కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ కూడా నేటికీ ఏర్పాటు చేయలేదని, బడ్జెట్ కేటాయింపులో సైతం తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓట్లు వేసే యంత్రాలుగా, సంపద సృష్టించే మర మనుషులుగా చూస్తున్నారు తప్పా మనుషులుగా గుర్తించడం లేదని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల నాటికి పార్లమెంట్ స్థానాలను పెంచడానికి సిద్ధమవుతున్న మోడీ ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే దేశ జనాభా గణనలో బీసీ కులాల గణన చేపట్టి చట్టసభలలో బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి, బిల్లు ఆమోదించి జనాభా దామాషా చట్టసభలతో పాటు, విద్యా, ఉద్యోగ ఆర్థిక,పారిశ్రామిక, సాంస్కృతిక, ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే దేశంలో పార్లమెంటు స్థానాలతో పాటు, వివిధ రాష్ట్రాలలో అసెంబ్లీ స్థానాలను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్ కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, పట్టణ అధ్యక్షులు శివరాములు, కట్ట మురళి, ధర్మసమాజ్ పార్టీ నాయకులు రంగయ్య మహారాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి, వెంకటేష్, మండల కార్యదర్శి సురభి రఘు, శివశంకర్, చాపల శ్రీనివాసులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల ది ముమ్మాటికి హత్య -మామిడి సామెల్



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమహేంద్రవరం కొండమూరు వద్ద జరిగిన సంఘటన పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల దళిత క్రైస్తవునిపై దాడి చేసి యాక్సిడెంట్ గా చిత్రీకరించడాన్ని ఖండిస్తున్నామని దళిత క్రిస్టియన్ దండోర మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మామిడి సామెల్ ఒక ప్రకటనలో తెలియజేశారు, ప్రవీణ్ పగడాల మృతి అనేది అది ముమ్మాటికి హత్యనని వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దర్యాప్తు చేయించి దోషులను కఠినంగా శిక్షించాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో కేసు పెట్టాడనే కోపంతో చంపాపేట్ లో ఉంటున్న ఇజ్రాయిల్ దళిత క్రైస్తవ్యుడైన న్యాయవాదిని దస్తగిరి అనే వ్యక్తి హత్య చేయడాన్ని దళిత క్రిస్టియన్ దండోరా తరపున పై సంఘటనలను ఖండిస్తున్నామని దేశంలో ఉన్న శాంతి మూకలైన క్రైస్తవులను ఇలా దౌర్జన్యంగా హత్యలు చేయడం అదేవిధంగా న్యాయ వ్యవస్థను రక్షించే న్యాయవాదులను రోడ్డుపై దారుణంగా హత్యలు చేయడం సిగ్గుచేటని దళిత క్రిస్టియన్ దండోరా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మామిడి సామెల్ పై సంఘటనలను ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది

## ఎన్.వి.రామన్ హైస్కూల్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం విజయవంతం



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** ఆత్మకూర్ ఎంవి రామన్ హై స్కూల్ (సిబిఎస్ఈ) లో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం విజయవంతమైంది. నర్సరీ నుంచి ఐదవ తరగతి విద్యార్థులు తమ విద్య ప్రతిభ అభ్యాస ప్రక్రియను మెరుగుపరచడానికి అన్ని సబ్జెక్టుల్లోకలిపి 80 రకాల ప్రాజెక్ట్ నమూనాలను అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా ఎంవీ రామన్ హై స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో తమ ప్రాజెక్టులను విజయవంతం చేసేందుకు గాను అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు, చిన్నారి విద్యార్థులు సవాల్ గా తీసుకున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఈ రకమైన, ఉపయోగకరమైన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. 2026-27 విద్యా సంవత్సరం గాను ఎం.వి.రామన్ ఇంటర్మీడియట్ కళాశాల కూడా ప్రారంభించనున్నట్టు శ్రీధర్ గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఇదిలా ఉండగా ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పేరెంట్స్‌ను ఆహ్వానించి వారి ఆలోచనలు, సలహాలను స్వాగతించారు. అనంతరం పేరెంట్స్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంవీ రామన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఆన్సీ శ్రీధర్ గౌడ్, ఫినాకిల్ కరికులం పబ్లిషర్స్ మోటివేషనర్ శుభశ్రీ, పేరెంట్స్ వెంకట దివ్య, జయశ్రీ, మద్దిలేటి, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



**గండీడ్ మేజర్‌న్యూస్:** ఇఫ్తార్‌విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని వెన్నచేడ్ మాజీ సర్పంచులు పుల్లారెడ్డి,అనంత లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం వెన్నచేడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ బోయిని గోపాల్,కుల్కచర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్నయ్య,జిల్లా బీసీ సెల్ నాయకులు షేక్ అలీ,కమ్మరి రమేష్ చారి,ఖాజా,పులిందర్ రెడ్డి,రాములు గౌడ్,ఇజాజ్ పాషా,ఆంజనేయులు గౌడ్, విజయ్ కుమార్, కటికే రాఘవేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా దావత్ ఏ ఇఫ్తార్

### - పాల్గొన్న డీపీఆర్వో, సీఐ, తహసిల్దార్





**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు డి పి ఆర్ ఓ రషీద్, సిఐ రామలాల్, తహసిల్దార్ సతీష్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి నవీధ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాసం విరమింపజేశారు. అనంతరం రంజాన్ మాస పవిత్రత గురించి ముస్లిం మత పెద్దలు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టా సురేష్ గుప్తా, చంద్రకాంత్ గౌడ్, గణేష్, కొళ్ల వెంకటేష్, బోయ రవికుమార్, మార్కెట్ డైరెక్టర్లు, ముస్లిం సోదరులు, నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హైరిస్క్ ప్రెగ్నెన్సీలను నమోదు చేసుకున్న వెంటనే గుర్తించాలి

- ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందాలి
- గర్భవతి ప్రమాదకర లక్షణాలను గుర్తించే నైపుణ్యాల పై శిక్షణ
- ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ శిక్షకులు డాక్టర్ శిరీష



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** గర్భవతి ప్రమాదకర లక్షణాలను గుర్తించే నైపుణ్యాలపై శిక్షణను ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ శిక్షకులు డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు బుధవారం అచ్చంపేట పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదర, మన్ననూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఏఎన్ఎంలకు, పర్యవేక్షణ సిబ్బందికి హై రిస్క్ గర్భవతుల ప్రోటోకాల్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ మాతశిశు మరణాలను తగ్గించాలనే ఉన్నత ఆశయంతో పనిచేస్తుంది. కావున క్షేత్ర సహాయ సిబ్బందికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థకి చెందిన డాక్టర్ శిరీష ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందడమే ప్రతి వైద్య సిబ్బంది యొక్క ఆశయంతో పని చేయాలన్నారు. గర్భవతులను మొదటి 12 వారాల్లో నమోదు చేసుకోవాలని , వారికి నాణ్యమైన పరీక్షలు అందజేయాలని గత గర్భం గురించి వివరాలు పూర్తిగా తెలుసుకోవాలని తెలియజేశారు. ప్రతి గర్భవతికి బరువు, ఎత్తు,రక్తపోటు, మధుమేహము, హిమోగ్లోబిన్ స్థాయిని ప్రాథమికంగా తెలుసుకోవాలన్నారు. గర్భవతులు అధిక రక్తపోటు, మధుమేహము, రక్తహీనత, గుర్రపు వాతము, రక్త స్రావం తదితర అనారోగ్య సమస్యలకు గురి అయ్యే అవకాశం ఉంది. అధిక రిస్క్ తో కూడిన గర్భవతి ప్రమాదకర లక్షణాలు, చికిత్స, ఈ విధంగా మెయింటైన్ చేయాలి, ఎప్పుడు స్త్రీవైద్య నిపుణులు దగ్గరికి పంపించాలి గురించి వివరంగా ఏఎన్ఎం లకు అవగాహన కలిగించారు. ఐటీ మేనేజర్ భాస్కర్ అమ్మ కోసం యాప్ గురించి ,ఏ విధంగా ఉపయోగించుకోవాలి వాటి గురించి శిక్షణ ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. రాష్ట్ర శిక్షకులు కార్తీక్ మాట్లాడుతూ మీకు గర్భవతుల ఆరోగ్య స్థితిపై అనుమానాలు ఉంటే 02250323336 నంబర్ కు వాట్సాప్ ద్వారా మెసేజ్ పంపిస్తే వెంటనే మీ సందేహాలు నివృత్తి అవుతాయని సూచించారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఏఎన్ఎం లకు సూచించారు కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ పవన్, డి డి ఎం సందీప్ రావు, ఎం పి హెచ్ ఈ ఓ లు కొత్ర నిరంజన్, బికులాల్, పి హెచ్ ఎన్ మంగమ్మ, శాంతాబాయి, పర్యవేక్షణ సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు

## మూల్యాంకన కోడింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

### - డిఈఓ రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పదో తరగతి జవాబుపత్రాల మూల్యాంకనం, కోడింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించి, ప్రతి జవాబుపత్రాన్ని జాగ్రత్తగా కోడింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి జిల్లాకు చేరిన పదో తరగతి జవాబు పత్రాలను ఈనెల 27వ తేదీ నుండి కోడింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు కోడింగ్ అధికారులు, సహాయ కోడింగ్ అధికారులకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో డీఈఓ రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మూల్యాంకనం ప్రారంభించే కన్నా ముందు నిర్వహించే కోడింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా సజావుగా నిర్వహించాలని డిఇఓ సూచించారు. జవాబుపత్రాలపై ఉన్న ఓఎంఆర్ షీట్స్ (విద్యార్థి వివరాలు)ను తీసివేసి, కోడింగ్ చేసి, మూల్యాంకనం అనంతరం ఆ విద్యార్థి వివరాలను జవాబు పత్రాలపై ఉంచే ప్రక్రియనే అత్యంత కీలకమైనదని, కోడింగ్ ప్రక్రియలో పాల్గొనే అధికారులు అత్యంత నిబద్ధతతో పనిచేయాలని డిఇఓ సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కోడింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. అంతకుముందు పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు కోడింగ్ ప్రక్రియపై శిక్షణను అందించారు. అనంతరం రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన పదవ తరగతి జవాబు పత్రాలను భద్రపరిచిన గదిలో పదో తరగతి జవాబు పత్రాల బెండలను డీఈవో పరిశీలించారు. ఈ శిక్షణ తరగతుల్లో ఏసీ రాజశేఖర్ రావు, చీఫ్ కోడింగ్ అధికారులు కురుమయ్య, యాదగిరి, సహాయ కోడింగ్ అధికారులు లత, నాగరాజ్, కృష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకటయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు





**గద్వాల మేజర్ న్యూస్:** బుధవారం గద్వాల మండలం చెనుగోనిపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన కార్యకలాపాలను పరిశీలించి, పనుల పురోగతిపై కీలక సూచనలు అందించారు. అనంతరం గ్రామంలోని కోళ్ల షెడ్, పశువుల షెడ్, పరిశీలించి, నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. కోళ్ల షెడ్, పశువుల షెడ్ వంటి ప్రాజెక్టులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మేలుకలిగించే విధంగా రూపొందించాలనీ, రైతులకు, కూలీలకు దీని ద్వారా మరింత ఆదాయం పెరుగుతుందని తెలిపారు. తదుపరి గోనుపాడు గ్రామాన్ని సందర్శించి, అక్కడ చేపట్టిన ల్యాండ్ డెవలప్మెంట్ పనులను పరిశీలించి, కూలీలతో మాట్లాడి వారి పనిపద్ధతులు, వేతన చెల్లింపుల గురించి తెలుసుకున్నారు. పనులు లక్ష్యానికి అనుగుణంగా పనులను పూర్తి చేయాలని, మస్టర్ జనరేషన్ కచ్చితంగా పాటించాలని ఏపీవో కు ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కూలీలకు వేసవి కాలం నేపథ్యంలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు కనీస వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డును పరిశీలించి, తడి పొడి చెత్త వ్యర్థాలను వేర్వేరుగా విభజించి శాస్త్రీయంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నాటుసార స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు

**కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ సీఐ వెంకట్ రెడ్డి**



**చారకొండ మేజర్ న్యూస్ :** మండంలోని చారకొండ, రాంపురం, గోకారం గ్రామాల్లో బుధవారం మహబూబ్ నగర్ ఎన్ఫోర్స్మెంట్ టీం, కల్వకుర్తి ఎక్సైజ్ టీం అదికారులు నాటుసా స్థావరాలపై దాడులు చేసి 300 లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేసి 10 లీటర్ల నాటుసారను స్వాదీనం చేసుకొన్నట్లు కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. గోకారం గ్రామానికి చెందిన ఇద్దరి మహిళలపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారంలో మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి ఉత్సవాల సందర్భంగా నాటుసార తయారు చేసిన విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. దాడుల్లో ఎన్ఫోర్స్ మెంట్ ఎస్ఐ కృష్ణ, సిబ్బంది నర్సింహ, రుక్యా, రఘు, నార్య, పరమేష్, భీమమ్మ ఉన్నారు.

## ఇంట్లో ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన ఏశముని ఆంజనేయులు (28)ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన ఏ శముని ఆంజనేయులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడని గత ఐదు సంవత్సరాల క్రితం వివాహమైందని అతనికి ఇద్దరు మగ పిల్లలు ఒక కూతురు ఉన్నారు అయితే తరచూ భార్య భర్తల మధ్య చిన్న చిన్న గొడవ జరుగుతూ ఉండేవని దీంతో మంగళవారం రాత్రి కుటుంబ సమస్యలతో బాధపడుతూ పడుకొని మధ్య రాత్రి ఇంట్లో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తల్లి ఏశముని భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టంకు పంపించినట్లు ఎస్సై తెలిపారు

## టిఎస్ఆర్ ట్రాన్స్ పోర్ట్ వనపర్తి జిల్లా సభ్యునిగా మహమూద్ జహంగీర్ భాష

**తన ఎంపికకు కృషిచేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు.**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్. స్థానిక వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆశీస్సులతో తెలంగాణ స్టేట్ రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ వనపర్తి జిల్లా మెంబర్ గా మహమూద్ జంగీర్ భాష ను ఎంపిక చేశారు అందుకు గాను జంగీర్ పాషా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి హృదయపూర్వక అభినందనలు. తెలియజేయడం జరిగింది తన ఎంపికకు కృషి చేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదలు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జాంగిర్ భాష తెలిపారు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీర్ల చందర్ జహంగీర్ కు అభినందనలు తెలిపారు. 32

## చారకొండ సంత వేలంలో ఆదాయం 3.52లక్షలు

**- ఎంపీడీవో ఇస్సాక్ హుస్సేన్**



**చారకొండ, మేజర్న్యూస్:** మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే మేకల, గొర్రెల సంతకు బుధవారం పంచాయతీ కార్యాలయంలో వేలంపాటను ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వేలంపాటలో చింతపల్లి సత్యం రూ.3.52 లక్షలకు వేలంలో దక్కించుకున్నాడు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి గణేశ్ ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీయటమే లక్ష్యంగా యూజీసీ నూతన సంస్కరణలు

**- పియు విసి శ్రీనివాస్**




**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ (యూజీసీ) నూతన నిబంధనల పేరుతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్నాయని పాలమూరు యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం పాలమూరు యూనివర్సిటీలోని లైబ్రరీ హాల్లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పై డి ఎస్ యూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో "యుజిసి నూతన సంస్కరణలు – రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి" అనే అంశంపై పై డి ఎస్ యు సదస్సు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొగలి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన వీ సి సి ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ,రాష్ట్రస్థాయిలో పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి, సామాజిక అవసరాలు, విద్యా లక్ష్యాలు సాధించడానికి ప్రభుత్వ యూనివర్సిటీలు ఏర్పడ్డాయని, స్థానిక ప్రజల నుండి భూములు సేకరించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి ఉన్నత విద్యను అభివృద్ధి చేస్తుంటే వీటిపై కేంద్ర ప్రభుత్వం గవర్నర్ల వ్యవస్థ ద్వారా విసీలను నియమించాలనే ఆలోచన సరైంది కాదని పాలమూరు విశ్వవిద్యాలయం వీసి ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉన్నత విద్యలో చేరే విద్యార్థుల సంఖ్యను రెట్టింపు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల బలోపేతానికి నిధులు కేటాయించి మౌలిక సౌకర్యాలు కల్పించాలని నైపుణ్యాలు పెంపొందించే నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని అందుకు సరియైన బోధన సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉందని అన్నారు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన మహబూబ్నగర్ జిల్లాలో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు పాలమూరు యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో కేటాయించిన 35 కోట్ల రూపాయల నిధులను విద్యార్థుల ఫెసిలిటీ సెంటర్ల కోసం ఖర్చు చేస్తామని తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్టర్ ప్రొఫెసర్ ఎన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ,యుజిసి తీసుకొస్తున్న నూతన సంస్కరణలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని విద్యార్థి వ్యతిరేక అంశాలపై పాలకులను ప్రశ్నించాల్సిన బాధ్యత విద్యార్థులకు ఉందని భవిష్యత్ తరాలకు ప్రభుత్వ యూనివర్సిటీలు విద్యను అందించాలంటే వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యుజిసి విచ్చలవిడిగా ప్రైవేటు డీమ్డ్ యూనివర్సిటీలకు అనుమతులు ఇవ్వడం వల్ల ఉన్నత విద్యను వ్యాపారమయంగా మారుస్తున్నాయని అన్నారు. పాలమూరు యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ నాగం కుమారస్వామి మాట్లాడుతూ ,భారతదేశంలో లాభాలు మాత్రమే ఆశించే పారిశ్రామిక రంగం ఉందని అందువలన బీజేపీ పదేళ్ల కాలంలో కార్పొరేట్ల అనుకూలమైన సంస్కరణలు విద్యాసంస్థలలో తీసుకువస్తున్నారని, నూతన జాతీయ విద్యా విధానం- 2020 పైకి చాలా అద్భుతంగా కనిపించినప్పటికీ అంతర్గతంగా పేద, గ్రామీణ ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలకు రిజర్వేషన్లను కాలరాస్తున్నదని విమర్శించారు. దేశంలో సామాజిక సాంస్కృతిక అభివృద్ధి చెందాలంటే విద్య కీలకమైనదని జాతీయ సమగ్రతకు విద్యలో రాష్ట్రాల సమాన అభివృద్ధి ముఖ్యమైనదని అన్నారు. పాలకులు తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై జరిగే చర్చలను యూనివర్సిటీలో పీ డి ఎస్ యు లాంటి సంస్థలు నిర్వహించడం హర్షణీయమని విద్యార్థులంతా ఈ చర్చలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని కోరారు. జాతీయ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఇడం దంపాక విజయ్ కన్నా మాట్లాడుతూ ,కేంద్ర ప్రభుత్వ పరిధిలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ రాష్ట్రస్థాయిలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధికి ఇచ్చే గ్రాంటులను తగ్గించిందని అలాగే ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఇచ్చే యుజిసి ఫెలోషిప్ స్కాలర్షిప్ల కోత విధించిందని తెలిపారు. గవర్నర్ల వ్యవస్థను అడ్డం పెట్టుకొని విసీలను నేరుగా కేంద్రమే విద్యకు సంబంధంలేని వ్యక్తులను నియమించడం వల్ల కేంద్రం కర్ర పెత్తనం చేయడానికి అవకాశం ఏర్పడుతుందని ఇది రాష్ట్రాల హక్కుల ను, ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాలరాస్తున్నదని ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన రాష్ట్రాల సమాఖ్యగా భారతదేశం ఉందని వాటి అవసరాలను, అస్తిత్వాన్ని గుర్తించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సాంబ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కే. పవన్ కుమార్, జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి సాయి కృష్ణ, యూనివర్సిటీ నాయకులు వెంకటేష్ మరాటి కావ్య, రేణుక, నరేందర్, రజిత తో పాటు వివిధ డిపార్ట్మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాన్ వెస్లీ అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో



**అమరచింత, మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో పోలీసులు అక్రమంగా అరెస్టుకు నిరసనగా అమరచింత మున్సిపాలిటీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సాయంత్రం 6:30 గంటలకు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిఎస్. గోపి మాట్లాడుతూ గత రెండున్నర ఇండ్ల కిందట రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం రామోజీ రావు ఫిలిం సిటీలో ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలతో రామోజీరావు ఫిలిం సిటీ లో నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తే అకారణంగా పోలీసులు రంగ ప్రవేశం చేసి మహిళలను, సిపిఎం పార్టీ నాయకులుపై లాఠీ చార్జి చేసి దుర్మార్గంగా ప్రవర్తించారని జిఎస్ గోపి ప్రభుత్వ లాఠీ చార్జిని ఖండించారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని, ఇబ్రహీంపట్నం సిపిఎం పార్టీ నాయకులను అరెస్టు చేసిన నేపథ్యంలో ఆయన ఖండించారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తున్న నాయకులను అరెస్టు చేయడం సరి అయింది కాదని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు. తక్షణమే అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్ రాజు, బి వెంకటేష్, బుచ్చన్న, రాఘవేందర్, రవి, మాజీ సర్పంచ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల నందు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన





**మహబూబ్నగర్ క్రైమ్మేజర్:** మాదకద్రవ్యాల వల్ల సమాజంలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలు నేరాలు కుటుంబాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో మహబూబ్నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన పోస్టర్ విడుదల అవగాహన ప్రసంగాలు మాదకద్రవ్యాలపై ప్రతిజ్ఞ స్వీకరణ మాదకద్రవ్యాల వ్యాప్తి సమాజంపై దుష్ప్రభావాలు మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుపై చూపించే ప్రభావంపై స్పష్టమైన అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వల్ల శారీరక మానసిక ఆరోగ్య సమస్యలు కుటుంబాల్లో విచ్ఛిన్నం ఆర్థిక నష్టం నేరాల పెరుగుదల విద్యా ఉద్యోగ అవకాశాల కోల్పోవడం వంటి అనేక సమస్యలు ఏర్పడతాయని వివరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల పాత్ర సమాజంలో మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం, పోలీసులు, విద్యాసంస్థలు తల్లిదండ్రులు సామాజిక సేవా సంస్థలు అందరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల వల్ల కలిగే హానికారక ప్రభావాలను గుర్తించి, వాటిని నిర్మూలించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసులు వైద్యులు, విద్యార్థులు ఇతర అధికారులు కలిసి మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషి చేస్తాం అనే ప్రతిజ్ఞ చేశారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు అవగాహన కార్యక్రమాలు కౌన్సెలింగ్ కఠిన చట్టాలు నిఘా చర్యలు చేపట్టడం ద్వారా మాదకద్రవ్యాల వ్యాపనాన్ని నియంత్రించవచ్చని చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోలీస్ శాఖ వైద్యశాఖ ఎక్సైజ్ శాఖ కలిసికట్టుగా చేపడుతున్న చర్యల గురించి సమగ్రంగా వివరించారు. ప్రజల సహకారంతో ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించగలమని స్పష్టం చేశారు. తనను తాను కాపాడుకోవడం ఒక వ్యక్తి బాధ్యత సమాజాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా వెల్ఫేర్ అధికారి జేరిన, అదనపు ఎస్పీ రాములు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వర్ రెడ్డి మెడికల్ సూపరింటెండెంట్ సంపత్ కుమార్, డీఎస్పీ వెంకేశ్వర్లు, టిజిటిజిఎన్ఏబి.డి.ఎస్.పి బుచ్చయ్య, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, వైద్య కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ రమేష్, వైస్ ప్రిన్సిపల్ రమాదేవి, కిరణ్మయి, మహబూబ్నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## బెట్టింగ్ లకు పాల్పడితే కట్టిన చర్యలు : ఎస్సై నందికర్



**మల్దకల్ మేజర్ న్యూస్:** అక్రమ బెట్టింగ్ యాప్ లలో బెట్టింగ్ కి పాల్పడిన, ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నందికర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నందికర్ ను సూర్య దినపత్రిక వివరణ అడగగా, ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహక్కుల సూచనల మేరకే ఆపరేట్ జరుగుతుందని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఫేక్ లింక్స్ తో వ్యక్తిగత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకునే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ అక్రమ బెట్టింగు యాప్ లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై నందికర్ తెలిపారు. ఈ సంఘటనలపై ప్రజలు, యువత నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100కు, సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండలంలో సోషల్ మీడియా వేదికగా పనిచేసే వారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్ లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని ఎస్సై నందికర్ అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన 22 వ వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని 22 వ వార్డు భగత్ సింగ్ నగర్ లో మహమ్మద్ సలీం అనారోగ్యం తో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి 22 వ వార్డ్ నాయకుడు మెకానిక్ శ్రీను మరణించిన మహమ్మద్ సలీం పార్థివ దేహం కి 22 వ వార్డు నాయకులు మెకానిక్ శ్రీను వాజీద్ అలీఖాన్, అబ్దుల్ ఘని,రఫీ,సమీర్,ఆంజనేయులు, రాజు, చిరంజీవి తదితరులు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

## జాతీయ వాతావరణ మార్పులు, మానవ ఆరోగ్యంపై అవగాహన సదస్సు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండలం లోని పంచాయతీ రాజ్ సిబ్బందికి %వీూజుూ% మరియు పంచాయతీ కార్యదర్శులకు జాతీయ వాతావరణ మార్పులు మరియు మానవ ఆరోగ్యం పై కార్యక్రమం (%చీూు×ూచీూూ ౹ా=ా+=ూవీ ూచీ జూ×-వీూజు జనాూచీ+జుడఎఖవీూచీఎజూూుఎ%) పైన స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ సుదేష్ణ అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా వాతావరణ మార్పు వలన ప్రస్తుత వేసవి కాలం లో మానవుల పై పడే దుష్ప్రభావాలు అనగా వడ దెబ్బ డీ హైడ్రెషన్ , మతి భ్రమించడం, లాంటి సమస్య లను నివారించుకోవడానికి ముందుగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా వడ దెబ్బ కు గురి అయితే వెంటనే నీడ ప్రదేశం లో పడుకోబెట్టి దుస్తులు వదులు చేసి గాలి తగిలేటట్టు చూడాలి లితరచుగా నీరు త్రాగటం లిఎండలోతిరిగేటప్పుడు తలపైన టోపీ ధరించడం లితలపాగా ధరించడం గొడుగు వాడటం లితెల్లని వదులు వస్త్రాలు ధరించలి అవసరం అయితే తప్ప బయట తిరుగకుండా ఉండాలి అని సూచించడం జరిగింది అతేవసరంఅయితే (108)అంబులెన్సు కు ఫోన్ చేయాలి సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రం లో చికిత్స తీసుకోవాలి ఇట్టి కార్యక్రమం లో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సామజిక ఆరోగ్య అధికారి %ూ%.నారాయణ, వెంకటేష్ పర్యవేక్షకుడు, కిష్టమ్మ పర్యవేక్షకురాలు మరియు మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్**

**- మైనార్టీ గురుకుల విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు**



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రం భగీరథకాలనీలోని మైనార్టీ బాలికల గురుకుల1, 2, 3 పాఠశాల సముదాయంలో కింగ్ షోటోకాన్ కరాటే ఆధ్వర్యంలో బుధవారం కరాటే శిక్షణ తీసుకున్న బాలికలకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. అతిథిగా పాల్గొన్న కొత్వాల్ మాట్లాడుతూ ,క్రీడలను ప్రోత్సహించడం కోసం ఇటీవలే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడాపోటీలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆత్మరక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని కోరారు. గత కొన్నేళ్ల నుంచి మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ విద్యార్థులకు, యువతకు కరాటే శిక్షణ ఇస్తుండడం అభినందనీయమని అన్నారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ వల్ల మానసికంగా ధృడంగా ఉండవచ్చని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు కరాటే, క్రీడల్లో రాణించాలని కోరారు. కింగ్ షోటోకాన్ ఫౌండేర్ జహంగిర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ బెల్ట్ గ్రేడింగ్ ప్రతిభచాటి గ్రాండ్ చాంపియన్ లో కె. మమత ప్రథమ అప్పరబేగం ద్వితీయ, కె. ప్రణీత తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు వైట్ టూ బ్లూబెల్టు ప్రమోషన్ ను మమత, అప్పరబేగం, కీర్తన, సాధిక, ప్రణీత పొందినట్లు తెలిపారు. వైట్ టూ ఎల్లో బెల్టును 18 మంది. వైట్ టూ ఆరెంజ్ బిల్లును 39 మంది సాధించినట్లు తెలిపారు. అనంతరం చైర్మన్ కొత్వాల్ బాలికలకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జాకీర్, ఆర్ఎల్సీ ఖాజా బాహుద్దీన్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎండి సలీం, జిల్లా వాలీబాల్ సంఘం ప్రతినిధి చెన్న వీరయ్య, ఆయా మైనార్టీ బాలికల గురుకులాల ప్రిన్సిపల్స్ లక్ష్మి, శ్రీదేవి, సురేఖ, పీఈటీలు పాతిమా బేగం, అనూష, చైతన్య, రాణి , బ్లాక్ బెల్ట్ విద్యార్థులు మారియా బేగం, నేహా ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# సిఐటీయు ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

**- ఐకెపివివో ఏలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి**

**- ఐకెపివివో ఏలపై రాష్ట్ర ప్రభుత్వా నిర్బంధం ఆపాలి**

**- ఐకెపి వివోఎల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్**




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** సిఐటియు, ఐకెపి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో ని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు మార్చి 25న చలో హైదరాబాద్ కార్యక్రమం ఐకెపి వివో ఏ లు చేపట్టడం జరిగిందని ఇందుకు ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు 20000 వేతనం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఐకెపి వివో ఏల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడితే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు ఉపయోగించి నిర్బంధించిందని ఇలాంటి నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుంటే ప్రభుత్వం పైన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఐకెపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఐకెపి వివో ఎలా పోరాటాలలో భాగస్వామ్యం అయిందని ప్రస్తుతం మాత్రం మాట మారుస్తూ పట్టించుకోవడంలేదని పని భారం పెరిగిందని ఉద్యోగ భద్రత లేదని ప్రమోషన్స్ లేవని అన్ని సమస్యలతో సతమతమవుతున్న ఐకెపి వివో ఏ లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు పర్వతాలు రామయ్య కోశాధికారి అశోక్ ఐకెపి వివో ఎలా సంఘం జిల్లా నాయకులు వెంకటయ్య మల్లేష్ సునీత శశిరేఖ రేణుక అలివేల బేగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా న్యాయ సేవ ,న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన అధికారులు





**దామరగిద్ద మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం దామరగిద్ద మండలంలోని క్యాతన్ పల్లి మరియు బాపన్ పల్లి గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్ రైతు చట్టాలు, సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి మరియు చట్టపరమైన హక్కులను నిర్వహించడానికి 1987 చట్టపరమైన సేవల అధికార చట్టం ప్రకారం జాతీయ న్యాయ సేవల అథారిటీ (%చీూూూ%) ఏర్పాటు చేయబడింది. .ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ మరియు సీనియర్ అడ్వకేట్ కాలప్ప మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు తెలిపారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళు ,, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్ములనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయి.రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. రైతులు సమగ్ర వ్యవసాయం పై దృష్టి పెట్టాలని చిన్న సన్న కారు రైతులు ఎక్కువగా తెలంగాణలో పంటలతో పాటు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్లు చేపలు పట్టుపురుగులు వగైరా పెంపకం చేపడితే కచ్చితంగా భూసారాన్ని కాపాడుకోగలము అన్నారు. సమగ్ర వ్యవసాయ విధానం వల్ల రైతుకు ఒకదానిలో నష్టపోయిన మరొకదానిలో రాబడి వచ్చి ఆర్థికంగా నిలుచుకునే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులు కొనుగోలు చేసే విత్తనాలు మరియు పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు తగిన రసీదులు తీసుకున్నట్లయితే నష్టం జరిగినప్పుడు మీరు సంబంధిత కంపెనీలపై నష్టపరిహార ధావాలు వేసుకోవచ్చని తెలిపారు. జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయించవచ్చని సూచించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజలు పొందవచ్చుఅన్నారు. అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన మరియు ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, ఓల్డేజ్ హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (%ూజుూ%) మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన మరియు రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు గురించి తెలియచేసారు.న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్ మరియు సీనియర్ అడ్వకేట్ కలప్ప, వ్యవసాయ విస్తీర్ణ అధికారి గోపాల్, పంచాయత్ సెక్రెటరీస్ బిందు,శ్వేతా గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## సత్య సాయి త్రాగునీటిలో పురుగులు



**అమరచింత, మేజర్ న్యూస్:** బిజెపి క్యాంపులోని సత్యసాయి మంచినీటి సరఫరా చేసే త్రాగునీటిలో పురుగులు వస్తున్నావని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని నందిమల్ల గ్రామంలో సత్యసాయి మంచినీటి సరఫరా చేసే త్రాగునీటిలో పురుగులు వస్తున్నావని ప్రజలు ఆందోళన చెందాడంతో పి డి సియూ నాయకులు వెంటనే సత్యసాయి మంచినీటి సరఫరా చేసే ప్లాంట్ దగ్గరికి వెళ్లి సత్యసాయి సిబ్బందిని ప్రశ్నించారు. వివిధ గ్రామాలకు సరఫరా చేసి మంచి నీటిలో పురుగులు వస్తున్న ఏమాత్రం పట్టించుకోవడంలేదని సిబ్బందిని పిడిసియు నాయకులు వెంకటేష్, మస్తాన్ లు నిలదీసి అడిగారు. కాగా సత్య సాయి ట్రస్టు సిబ్బంది మంచినీటిలో పురుగులు రాకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని ఆ నాయకులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే ఎండాకాలంలో సత్యసాయి ట్రస్టు వారు మంచినీటిని విక్రయిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని పిడిఎస్యు నాయకులు సిబ్బందిని హెచ్చరించడం జరిగింది. ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రజలకు మంచినీటిని సరఫరా చేస్తామని సిబ్బంది హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, రాజు, భాను ప్రకాష్, చరణ్, సంజీవ్, అరుణ్ పాల్గొన్నారు.

## డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా బీచని బాలకృష్ణ



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుని ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల్లో బీచని బాల కృష్ణ తన ప్రత్యర్థి పాపిశెట్టి శ్రీనివాస్ పై ఐదు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గత పది రోజులుగా మిల్లర్స్ ఎన్నికల కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. పోటీదారులు తమ విజయం కోసం ఓటర్లను కలిసి తాము విజయం సాధిస్తే ఏం చేస్తాం అని చెప్పి ఓట్లు అడిగారు. ఎన్నికల్లో మొత్తం 58 ఓట్లకు గాను 57 ఓట్లు పోలయ్యాయి. బాలకృష్ణకు 31 ఓట్లు రాగ పాపిశెట్టి శ్రీనివాస్ కు 26 ఓట్లు రావడంతో 5 ఓట్ల మెజారిటీతో బాలకృష్ణ గెలపొందినట్లు ఎన్నికల అధికారులుగా వివరించిన విజయభాస్కర్, వెంకట్‌రెడ్డిలు ప్రకటించారు. విజయం సాధించిన బాలకృష్ణను జిల్లా రైస్ మిల్లర్లు శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. తన విజయం కోసం కృషి చేసిన వారితోపాటు ప్రతి ఒక్కరికి బాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. పెద్దల సహకారంతో మిల్లర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పాఠశాలలను పరిశీలించిన విద్యాధికారి



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి మండల పరిధిలోని పీఎం శ్రీ పాఠశాలల ఎంపిక కోసం దరఖాస్తు చేసుకున్న పాఠశాలలను మండల విద్యాధికారి శంకర్ నాయక్ సందర్శించారు. బుధవారం మండల పరిధిలోని మండల విద్యాధికారి ఆధ్వర్యంలోని ఎంపిక కమిటీ పరిశీలించింది. పాఠశాలలు ఆన్ లైన్ లో నమోదు చేసిన వివరాలతో వాస్తవ పరిస్థితులను పోల్చి చూశారు. విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య, విద్యుత్ సౌకర్యం, పీఎం పోషణ పథకం అమలు, కిచెన్ గార్డెన్ నిర్వహణ, భౌతిక వసతులు, తల్లితండ్రుల సమావేశాల నిర్వహణ, భోధనోపకరణాల వినియోగం, జాతీయ స్థాయిలో సాధించిన అవార్డులు వంటి వివరాలు ప్రత్యక్షంగా పరిశీలించి ధ్రువీకరించారు. ఈ బృందంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శేఖరయ్య సైన్స్ టీచర్ వార్ల మల్లేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

**- రెండు మృతదేహాలు వెలికితీత, మరో ఆరుగురి కోసం వెతుకులాట**

**- సహాయక చర్యల స్పెషల్ ఆఫీసర్ శివశంకర్**





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఎస్ఎల్బిసి టన్నెల్ వద్ద నిరంతరాయంగా కొనసాగుతున్న మట్టి తవ్వకాలు, ఊట నీటి పంపింగ్ ప్రక్రియ, బుధవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సహాయక చర్యల పర్యవేక్షణ కొరకు నియమించబడిన ప్రత్యేక అధికారి శివ శంకర్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లో జరిగిన ప్రమాదంలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకోగా, ఇద్దరి మృతదేహాలను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు, మిగిలిన ఆరుగురి కోసం సహాయక చర్యలను వేగవంతం చేయడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల సహాయక బృందాలు నిరంతరం పూర్తి స్థాయిలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు,4 ఎస్కేవేటర్ లతో మట్టి తవ్వకాలు కొనసాగిస్తు, మట్టిని కన్వేయర్ బెల్టు ద్వారా బయటికి తరలిస్తున్నట్లు, మట్టి తవ్వకాలకు అడ్డుపడుతున్న టీబీఎం భాగాలను తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని టన్నెల్ లోపల 2.5 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 150 హెచ్‌పీ సామర్థ్యం గల 5 పంపింగ్ స్టేషన్ ల ద్వారా నిమిషానికి 3600 లీటర్ నీటిని కృష్ణా నదిలోకి పంపుతున్నట్లు తెలిపారు ఉన్నతస్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో ఉంటూ సహాయక బృందాలకు అవసరమైన సూచనలు, సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు వివరించారు టన్నెల్ లో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు 24 గంటలపాటు నిరంతరం సహాయక బృందాలు శ్రమిస్తున్నయని, మట్టి తవ్వకాల అనంతరం లోకో ట్రాక్ ను పునరుద్ధరిస్తున్నట్లు, తెలిపారు ఆర్మీ అధికారి వికాస్ సింగ్, ఎన్‌డిఆర్ఎఫ్, అధికారులు డాక్టర్ హరీష్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, నాగర్‌కర్నూల్ ఆర్డిఓ సురేష్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్, జే పి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు

# మిడ్జిల్ మండలంలో పర్యటించిన కలెక్టర్

**- మిడ్జిల్‌లో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**

**- మెనూ పాటించక పోవడంతో ఆగ్రహం, మెనూ ప్రకారం అందించాలి**

**- తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో త్రాగు నీరు సరఫరా, సాగు, పంటల పై సమీక్ష.**





**మిడ్జిల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్, చైతన్య భారతి ఉన్నత పాఠశాలలలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు,. పరీక్షా కేంద్రాల్లో కనీస వసతులు పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లు ,మొబైల్ ఫోన్ లు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం కూరగాయలు,భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం మిడ్జిల్ మండలంలో కలెక్టర్ పర్యటించారు. మండలం లోమ మిడ్జిల్ లో ప్రభుత్వ జడ్.పి.ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వండే మధ్యాహ్న భోజన పరిసరాలను పరిశీలించి మధ్యాహ్న భోజనం లో మెనూ పాటించక పోవడంతో మధ్యాహ్న బోజన నిర్వాహకుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం లో మెనూ ప్రకారం ఆకుకూరలు,కాయ గూరలు,గుడ్డు అందించాలని ఆదేశించారు. త్రాగు నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని అన్నారు. మిడ్జిల్ తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, మిషన్ భగీరథ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో త్రాగు నీరు సరఫరా, సాగు నీరు, పంటల సాగు పై సమీక్షించారు. త్రాగు నీటి సమస్య ను పరిష్కరించేందుకు వెంటనే ప్రతి పాదనలు సమర్పించాలని ఆమె ఆదేశించారు. మండలంలో పంటలసాగు, వరిపంటపై సమీక్షించారు.బోరు బావుల నీటి సాగుతో వేసిన వరి పంట భూ గర్భ జలాలు ఇంకి సుమారు 10 ఎకరాల్లో ఎండినట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతులకు సరైన సలహాలు అందించి అవగాహన కలిగించాలని అన్నారు. తహశీల్దార్ కార్యాలయం, ఎం.పి.డి. ఓ కార్యాలయం పరిశీలించి ఆఫీసు పరిధిలో ఎటువంటి జిరాక్స్ సెంటర్ ,వ్యాపారరీత్యా ఉన్న డబ్బాలు తొలగించాలి అని తహశీల్దార్, ఎం.పి.డి. ఓ కు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. చిన్న మధ్యధరతి కుటుంబాలకు ఈ యొక్క పథకం ఎంతగానో ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఆఫీసు చుట్టూ ప్రహరీ గోడను త్వరలో నిర్మించాలి అని పరిశీలించి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ పులి రాజు, ఎం.పి.డి. ఓ గీతాంజలి,యం.పి.ఒ జగదీశ్వర్, రఘు, ఆర్ఐ అంబిక, ఏఒ. సిద్దార్థ, మిడ్జిల్ మండల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

**- ఇంచార్జి రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి**



**మహబూబ్‌నగర్ పియూ మేజర్‌న్యూస్:** బుధవారం పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజీ లో సెమినార్ హాల్ లో లారస్ ల్యాబ్ వాళ్ళు ప్లేసెమెంట్ సెల్ ఆధ్వర్యంలో కెమిస్ట్రీ, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, ఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు.ఈ కార్యక్రమం కు అతిధిగా హాజరైన ఇంచార్జి రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, పరిశ్రమలకు అవసరమగు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అన్నారు. ప్లేసెమెంట్ అధికారి డా అర్జున్ కుమార్ మాట్లాడుతూ ,80 మంది క్యాంపస్ ప్లేసెమెంట్ కు హాజరయ్యారని, రాత పరీక్ష, మౌకిక పరీక్ష లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల సెలక్షన్ లిస్ట్ ను ప్రకటిస్తామని అన్నారు.కార్యక్రమం లో లారస్ ల్యాబ్ ప్రతినిధులు, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగధిపతి డా రవికుమార్ తదితరులు పాల్గొన్నన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757